# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 344 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 24 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## గుడ్ గవర్నెన్స్ కాదు...

# మాది స్మార్ట్ గవర్నెన్స్



### హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి
### మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
### నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
### రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
### ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
### శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల

..మిగతా 2లో




## అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ హరీశ్ రావు
# మాటల యుద్ధం

### బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం
### అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
### హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
### హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి

..మిగతా 2లో

# క్యూనెట్ మల్టీలెవల్ మోసం

### క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**




క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన

..మిగతా 2లో

# త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం



### సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు
### బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
### బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
### ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61

..మిగతా 2లో

## అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు
# బిఆర్ఎస్ నోటీసు

### ఆరు గ్యారెటీలకు చట్టబద్దత
### అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బిఆర్ఎస్ నోటీసు



**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం

..మిగతా 2లో



# ట్రంప్ వెనక్కి తగ్గారు

### యుద్ధానికి విరామంపై ఇరాన్ ..

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. చర్చలు జరిపారన్న ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ అధికారిక మీడియా కొట్టిపారేసింది. అలాగే ఆ దేశంలోని వివిధ మీడియా సంస్థలు కూడా స్పందించాయి. అమెరికాను, ముఖ్యంగా ట్రంప్ లక్ష్యంగా విమర్శలు చేశాయి. యుద్ధాన్ని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నామని ట్రంప్ చెప్పడాన్ని, ఇరాన్ విజయంగా అభివర్ణించాయి. ట్రంప్

..మిగతా 2లో



## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా
# ఏర్పాటు చేస్తున్నాం

### సీపీ సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరాముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహించేందుకు సన్నాహలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు.సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభయాత్ర సమర్ధవంతగా, విజయవంతంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం. అందరి సహకారంతో ఈ యాత్రను ప్రశాంతంగా సాగేల ఏర్పాట్లు చేస్తున్నాం. శోభాయాత్ర

..మిగతా 2లో

# గుడ్ గవర్నెన్స్ కాదు...

# మాది స్మార్ట్ గవర్నెన్స్



నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

# విద్యుత్ ఉద్యోగులకు ప్రభుత్వం అండ

## ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.



### అసెంబ్లీ నుంచి

# బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

## వారి బకాయల చెల్లింపులో నిర్లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ ఉద్యోగులు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా , కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా

# ఏర్పాటు చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

కమిటీ కొన్ని విషయాలను మా ముందు ఉంచారు.. వాటిని పరిశీలిస్తాం' అని ఆయన వెల్లడించారు.'అలానే ప్రభుత్వ, పోలీస్ శాఖ తరఫు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. శోభాయాత్రకు సుమారుగా 3000 మంది పోలీసులు భద్రత విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్స్ ను, షీ టీంలను మోహరిస్తాం. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లతో పర్యవేక్షిస్తాము . ఈ యాత్ర సాగే మార్గాలు సీసీ టీవీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర నిఘాని కొనసాగిస్తాం. గతేడాది వెహికల్ బ్రేక్‌డౌన్ కారణంగా శోభాయాత్ర నెమ్మదించింది. ఈసారి అలాంటి సమస్యలు లేకుండా శోభాయాత్రను అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం' అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు..

# అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బిఆర్ఎస్ నోటీసు

**మొదటి పేజీ తరువాయి...**

ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్ , శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

## త్వరలోనే

# పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు.

# క్యూనెట్ మల్టీలెవల్ మోసం

**మొదటి పేజీ తరువాయి...**

పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷-గ్గ్÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ హరీశ్ రావు


# మాటల యుద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. నేరుగా ఫిలిప్పైన్స్ మంత్రితోనే ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అగ్రి మెంట్ చేసుకుని బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు ఉత్తమ్. మీరు సిఫారసు చేసిన వ్యక్తులకు బియ్యం ఇవ్వకుంటే స్కాం జరిగినట్టేనా అని హరీశ్ ను ప్రశ్నించారు ఉత్తమ్.

# అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల తొలగింపు







అనుమతులకు విరుద్ధంగా ఉన్న భవనాలను ధ్వంసం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరమారెడ్డి హిల్స్ ఫేజ్- 2 ప్రాంతంలో అనధికార నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య ఆదేశాలతో తనిఖీలు నిర్వహించిన టౌన్ప్లానిం గ్ విభాగం అధికారులు మంజూరు చేయబడిన భవన ప్రణాళికల ఉ ల్లంఘనలు గమనించి కూల్చివేతలు చేపట్టారు. రషీద్ నుస్రత్ అనే వ్యక్తి స్టిల్ట్ ప్లస్ 2 అంతస్తులకు అనుమతులు తీసుకుని ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండ మూడవ అంతస్థు నిర్మించడంతో ఆ నిర్మాణాన్ని కూల్చివేశారు. మహ్మద్ అఫ్రిష్ అనే వ్యక్తి స్టిల్ ప్లస్ 3 కి అనుమతులు తీసుకుని అనధికార సెల్లార్, నాలుగవ అంతస్థు వేయడం, ఎలాంటి సెట్ బ్యాక్ లు వదలకపోవడంతో ఆ నిర్మాణాన్ని కూడా కూల్చివేశారు. వికార్ తయ్యాభ అనే వ్యక్తి స్టిల్ట్ ప్లస్ 3కి అనుమతులు తీసుకుని అనధికార సెల్లార్. అనదికార పెంట్ హౌజ్ నిర్మాణం చేయడంతో ఆ భవనాన్ని సీజ్ చేశారు. మహ్మద్ షుజాయుద్దీన్ అహ్మద్ స్టిల్ట్ ప్లస్ 2 అనుమతులు తీసుకుని అదనంగా మూడు, నాలుగవ అంతస్థులు నిర్మించాడు. సెట్ బ్యాక్ లు పాటించలేదు. దీంతో ఆ భవనాన్ని కూడా సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య మాట్లాడుతూ, అనధికార నిర్మాణాలపై జీహెచ్ఎంసీ చట్టం, 1955 లోని సెక్షన్ 461(1) ప్రకారం డెమొలిషన్, సీలింగ్ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మంజూరు చేయబడిన భవన ప్రణాళికలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.







శ్రీ రామాలయంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు

విజయ సుబ్రహ్మణ్యం ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ మహిళా ప్రతినిధులు

సంగీత నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపకలు అందజేస్తున్న జోషి

# శ్రీ రామాలయంలో అలరించిన సంగీత కార్యక్రమాలు

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీరామనవమి వేడుకలు

**రాజేంద్రనగర్, మార్చి22(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విల్లాస్ కాలనీలో గల శ్రీరామ లయం శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.సోమవారం రామాలయంలో సంగీత కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రముఖ గాయని విశ్వనాథ కళ్యాణి ఆలపించిన గేయాలు భక్తులను ఆలరింప చేశాయి.రాగం మ్యూజిక్, డాన్స్ (కూచిపూడి) అకాడమీ నిర్వాహకురాలు లతా మోహన్, మ్యూజిక్ ఢ డాన్స్ (కూచిపూడి ) అకాడమీ లో శిక్షణ పొందిన బాలికలు నిర్వహించిన నృత్య ప్రదక్షణ ఎంతో ఆకట్టుకుంది. లతా మోహన్ నృత్యం పట్ల మక్కువతో 2008 నుండి కూచిపూడి నృత్య కళాకారిణిగా ప్రయాణం ప్రారంభించారు .రాగం మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడెమీ ని స్థాపించి, డైరెక్టర్ సుమారు 100 మంది విద్యార్థులకు నృత్యం పట్ల అభిరుచిని కల్పించడమే కాకుండా, నృత్యం నేర్చుకోవాలన ఆసక్తి ఉ



చిన్నారులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు ఆదర్శ్ శుక్లా దంపతులు

న్నవారికి సమయానుకూలంగా, అనుగుణంగా ప్రత్యక్ష, పరోక్ష ( ఆన్లైన్, ఆఫ్లైన్ )పద్ధతులలో కూచిపూడి నృత్య తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ రోజులలో ఆసక్తి ఉన్నా, సమయము లేని వారికి హోమ్ ట్యూషన్ ద్వారా నేర్పిస్తున్నారు. అత్తాపూర్ లో ఉన్న వారి అకాడమీ లో నృత్య తరగతులను నిర్వహిస్తున్నారు. తమ అకాడమీ విద్యార్థులకు నృత్య శిక్షణ తో పాటు క్రమశిక్షణ, సంస్కృతి మరియు కళల ఔన్నత్యాన్ని తెలియచేసి ఉత్తమ భారతీయ పౌరులుగా తీర్చి దిద్దుతున్నారు.శ్రీరామనవమి వేడుకల ఉత్సవాలలో భాగంగా ఉప్పరపల్లిలోని చైతన్య విల్లాస్ కాలనీ శ్రీ రామాలయంలో అకాడమీ విద్యార్థులతో నాట్య ప్రదర్శన ఇవ్వటానిక వచ్చినందులకు వారికి మన ఆలయ తరపున స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ శ్రీరామనవమి వేడుకల నిర్వహణ అడ్ హక్ కమిటీ ప్రతినిధులు పద్మశ్రీ, మేకల వనిత రెడ్డి స్వప్న, ఎన్ సి అలిమేలు మంగ, లక్ష్మీ రమాదేవి లు నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు నేతృత్వం వహించారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు కమిటీ సభ్యులు జోషి, ఆదర్శ శుక్ల లు మెమొంటోల్లను అందజేశారు. ఈ సంగీత, నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.



కృత్య కళాశాల నిర్వాహకురాలు ను సన్మానిస్తున్న దృశ్యం



నృత్య కళాశాల నిర్వాహకురాలు లతా మోహన్ ను సన్మానిస్తున్న వనిత రెడ్డి

# భగత్ సింగ్, రాజ్గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలు మరువలేనివి




భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు



భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం):**

అఖిత భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాజేం ద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం బుద్వేల్ లో గల సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్గురు, సఖేవ్ ల చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి 95వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉరి కొయ్యలను సైతం లెక్క చేయకుండ బ్రిటీష్ పాలకులపై వీరోచితంగా పోరాడిన మహనీయులు భగత్ సింగ్, సుఖోవ్, రాజ్కుర్కు లు అన్నారు. కార్యక్రమంలో పి.రాణి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి , డి శ్రీనివాస్, మహేం దర్, గంగారామ్, మంగ, సునీత, వి మల్లేశ్, జి సత్యం తదితరులు పాల్గొన్నారు.

**భగత్ సింగ్ గొప్ప దేశ భక్తుడు : సీపీఎం**

శాస్త్రీయ భావజాల వ్యాప్తికి కృషి చేసిన భగత్ సింగ్ మార్క్సిస్టు అవగాహన తో ఉద్యమాన్ని ప్రారంభించి అతి చిన్న వయస్సులోనే ఉరి కంభం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్వ్ లు అమర వీరులని సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జె రుద్ర కుమార్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మైలార్దేవుపల్లి లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో పి. భాస్కర్, బి వెంకటయ్య, ప్రవీణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటి తాళాలు విరగ్గొట్టి ఇంట్లో వస్తువులను చిందరవందరం చేసిన దొంగలు

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**



రంజాన్ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి చెర్లపల్లి లో నివాసం ఉండే సోదరుని కలవడానికి వెళ్లగా ఇంట్లో దొంగలు పడి రూ.8లక్షల నగదు, ఎనిమిది తులాల బంగారం కాజేశారు. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్ బాబా నగర్ లో ఆదివారం రాత్రి జరిగింది. ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు కథనం ప్రకారం.... జలాల్ బాబానగర్ లో ఫిరోజ్ అనే వ్యక్తి నివాసం ఉంటాడు. అతను రియల్ ఎస్టేట్ వ్యాపారి. రంజాన్ పండుగ కావడంతో ఆదివారం సాయంత్రం చెర్లపల్లిలో నివాసం ఉండే అన్న ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి 3 గంటలకు తిరిగి ఇంటికి వచ్చాడు. వారు లేని సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి, సీసీ కెమెరా వైర్లు కట్ చేసి ఇం ట్లోని బీరువా లో ఉంచిన రూ. 8లక్షల నగదు, ఎనిమిది తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దోచుకువెళ్లారు. ఇంట్లో దొంగతనం కావడంతో ఫిరోజ్ అత్తాపూర్ పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు క్లూస్ టీమ్ను రప్పించి వేలి ముద్రలు సేకరించారు. దొంగలను పట్టుకోవడానికి పోలీసులు బృ ందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# మహిళ అదృశ్యం

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**



ఎ శ్రావణి

ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ తిరిగి రాలేదు. కుటుం బ సభ్యులు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... ప్రేమావతిపేట్ కు చెందిన నర్సింగ్ రావు కుమార్తె ఎ శ్రావణి (24) ఆదివారం ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండ బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కోసం ఎంత వెదికినా ఫలితం లేకపోవడంతో సోమవారం కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రావణి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.




మొక్క జొన్న పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

# మొక్క జొన్న పంట అత్యంత బహుముఖ ప్రయోజనాలు కలిగిన పంట : శాస్త్రవేత్తలు

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

మొక్క జొన్న దేశంలోని అత్యంత బహుముఖ ప్రయోజనాలు గల పంటలలో ఒకటని శాస్త్రవేత్తలు గుర్తు చేశారు. లూధియానా లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేజ్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ జాట్ అధ్యక్షతన సోమవారం రాజేంద్రనగర్ లో జరిగిన మొక్క జొన్న జర్మ్ ప్లాజమ్ ఫీల్డ్ డే వర్క్షాప్ జరిగింది. ఈ సమావేశంలో అంతర్జాతీయ మొక్కజొన్న, గోధుమ అభివృద్ధి కేంద్రం (సిమ్మిట్) డైరెక్టర్ డాక్టర్ ఆశీష్ సక్సేనా, కంట్రీ హెడ్ డాక్టర్ మహేశ్ గతాలా, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ, మొక్కజొన్న అందిస్తున్న స్థిరమైన సహకారం కారణంగా భారతీయ రైతుల శ్రేయస్సుకు ఒక పంటగా దాని ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. ప్రపంచ నత్రజని సంక్షోభం దృష్ట్యా నత్రజని ని సమర్థవంతంగా వినియోగించుకునే మొక్క జొన్న జన్యురకాలను అభివృద్ధి చేయవలసిన తక్షణ అవసరాన్ని హైలట్ చేశారు. ఎరువుల పై ఆధారపడటాన్ని తగ్గించడానికి, స్థిరమైన పంట ఉత్పత్తిని నిర్ధారించడానికి మొక్కజొన్న లో నత్రజని వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం చాలా అవసరం అని నొక్కి చెప్పారు. కార్యక్రమంలో ఐఐఎంఆర్ కు చెందిన డాక్టర్ జ్యోతి కుమారి, వివిధ సంస్థల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ సునీల్, డాక్టర్ యతీష్. డాక్టర్ సుస్మిత, డాక్టర్ పీహెచ్ జైదీ, డాక్టర్ చంద్రమోహన్ లు పాల్గొన్నారు.



బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్

# విలువ ఆధారిత పాల పదార్థాల తయారీ, పందుల పెంపకంపై రూపొందించిన మాడ్యుల్స్ విడుదల

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

మాన్యువల్ ఆన్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్ లైవ్ స్టాక్ ను సోమవారం పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాశ్ విడుదల చేశారు. పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం, జాతీయ భవిష్య నిధి ల సహకారం తో పశు ఉత్పత్తి, పోషణ లో నైపుణ్యాభివృద్ధి గురించి వివిధ రకాల ఈ ఎక్స్ టెన్షన్ మాడ్యుల్స్ రూపొందిం చడానికి ఈ పథకం ద్వారా కృషి జరుగుతుంది. కర్ణాటక, మహారాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయాలతో కలసి పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు కొనసాగుతుంది. విలువ ఆధారిత పాల పదార్థాల తయారీ, శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకంకు సంబందించిన మొబైల్ యాప్ ను కూడా ఈ సందర్భంగా వీసీ డాక్టర్ ఎం జ్ఞాన ప్రశాశ్ విడుదల చేశారు.

# జూరాల కుడికాలువ ఆయకట్టు నీటి సరఫరాకు ఆటంకం

## కుడి కాలువలో రాళ్లు వేసి అడ్డంకులు సృష్టిస్తున్న రైతులు


**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం)**



ప్రస్తుత యాసంగి సీజన్‌లో పంటలకు అత్యంత కీలకమైన సమయంలో జూరాల ప్రాజెక్టు ఆదారపడి ఉన్న కుడి కాలువ ద్వారా వస్తున్న నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జూరాల కుడి కాలువలో రాళ్లు వేసి డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరును మళ్లించడంతో ఆయకట్టు మీద ఆదారపడి ఉన్న వ్యవసాయానికి సాగునీటి సరఫరాకు ఆటంకం కలుగుతోంది. గద్వాల మండలం ప్రవహిస్తున్న జూరాల కుడి కాలువ పైభాగంలో డిస్ట్రిబ్యూటరీ నంబర్ 12(పిల్ల కాలువ) బీరోళ్లు గ్రామం వద్ద కొందరు రైతులు స్వార్థంతో కాలువలో పెద్దపెద్ద రాళ్లు, మట్టి బస్తాలు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారు. దీనివల్ల కుడి కాలువ పై ఆదారపడి ఉన్న అనంతపురం, బస్రాచెర్వు తదితర గ్రామాల రైతాంగానికి పూర్తి స్థాయిలో సాగు నీరందడం లేదు. దిగువన ఉన్న వందలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కుడి కాలువ మీద అదారపడిన డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరు మళ్లించేందుకు కొందరు రైతులు రాళ్లతో అడ్డువేయడంతో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని, ఎంతో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికందే దశలో ఎండిపోతున్నాయని దిగువ ప్రాంత రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఇలాంటి అసాంఘిక చర్యలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

"కాలువలో రాళ్లు వేసి డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీటిని మళ్లించడం వల్ల తోటి రైతుల నోటి దగ్గర కూడు తీసేసినట్లవుతుంది. నీటి పంపిణీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. వెంటనే అధికారులు స్పందించి అడ్డంకులను తొలగించకపోతే పంటలు పూర్తిగా దెబ్బతింటాయి అని ఆయకట్టు రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, కాలువలోని అడ్డంకులను తొలగించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన పక్షంలో ఆందోళన బాట పడతామని వారు హెచ్చరిస్తున్నారు.



# అచంచల భక్తితో కఠిన దీక్షలు చేపట్టిన అంబ్రేష్ నాయక్ పూజారీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం)**

నీరు, ఆహారం త్యజించి ప్రత్యేక ప్రార్థనలు ఆధ్యాత్మిక చింతనతో, లోక కల్యాణం కోరుతూ సంత్ సేవాలాల్ మాలధారణ చేపట్టిన కేటిదొడ్డి మండలానికి చెందిన అంబ్రేష్ నాయక్ పూజారీ అనే భక్తుడు అత్యంత కఠినమైన దీక్షలను కొనసాగిస్తున్నారు. శ్రీసంత్ సేచాలాల్ మాలాదారణలో భాగంగా ఈనెల 6వ తేదిన కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా శ్రీజగదంబా ఆలయంలో మాన్వీ వెంకప్ప పూజారీ ఆధ్వర్యంలో అంబ్రేష్ నాయక్ పూజారి, రవినాయక్ పూజారీలతో పాటు వివిధ తండాలకు చెంది భక్తులు మాలాదారణ దీక్షలు చేపట్టారు. ప్రతి సంవత్సరం శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్ ఆరాధన మహోత్సవాలు సుమారు 21రోజుల పాటు భక్తి శ్రద్ధలతో భక్తులు ఘనంగా చేపడుతున్నారు. 21రోజుల దీక్షల అనంతరం ఈనెల 26న మహారాష్ట్ర లోని వాషిం జిల్లాని ప్రముఖ పుణ్యక్షేత్రంలో గల శ్రీజగదంబాదేవి, శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ స్వామి వారి దర్శనం అనంతరం పీఠాధిపతి శ్రీశ్రీ బాబు సింగ్ మహరాజ్ దివ్య సమక్షంలో మాలదారణ దీక్షలు విరమింపజేస్తారు. మాలాధారణ చేపట్టిన అంబ్రేష్ నాయక్ పూజారీ ఎటువంటి ఆహారం (అల్పాహారం కూడా తీసుకోకుండా) మరియు కనీసం మంచినీరు కూడా సేవించకుండా మాలధారణ ధరించి 21వ రోజులపాటు 'నిరాహార, నిర్జల' దీక్షలతో తమ ఇష్టదైవాన్ని కొలుస్తున్నారు. ఈ దీక్షా కాలంలో భక్తులు కేవలం భజనలు, కీర్తనలు మరియు ధ్యానంలోనే సమయాన్ని గడుపుతున్నారు. శరీరానికి కష్టమైనప్పటికీ, మనస్సును దైవంపై నిలిపి ఈ క్రతువును కొనసాగిస్తున్నారు. ఈ అరుదైన దృశ్యం స్థానికులలో భక్తి భావాలను నింపుతోంది.

"భక్తి అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు, ఇంద్రియాలను జయించి భగవంతుడికి మనల్ని మనం అర్పించుకోవడం. ఈ కఠిన దీక్షలు భక్తుల ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను సూచిస్తాయి అని అంబ్రేష్ నాయక్ పూజారీ పేర్కొన్నారు.



### హామీలు అమలు చేయమంటే

# అరెస్టులు చేస్తారా?

## మీ అరెస్టులకు బెదరం, రెట్టింపు ఉత్సాహంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం..

## బిజెపి కేటిదొడ్డి మండల అధ్యక్షులు శ్రీపాదరెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం)**

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడిని అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులకు దిగిన రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని బిజెపి కేడిదొడ్డి మండల అధ్యక్షులు శ్రీపాదరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ సోమవారం 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కేటిదొడ్డి పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో మోసపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే మమ్మల్ని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి విమర్శించారు. మోసం ఎక్కువ కాలం నిలువదని, కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే రోజు దగ్గరలోనే ఉ ందని ఆయన అన్నారు. అరెస్టు అయిన వారిలో ఓబిసి అధ్యక్షులు ముంగిలి వీరెష్, నాయకులు బీమ్ రెడ్డి, హన్మి రెడ్డి, నాగిరెడ్డి, దేవేందర్ రెడ్డి, డి. వేరేష్,కొండన్న, జమ్మన్న, గోపాల్ , పవన్ కుమార్, తదితరులు ఉన్నారు.

### మోసపూరిత వాగ్దానాలతో

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసింది

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్, భూదేవి హిల్స్ కాలనీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను తన నివాసం వద్ద జగద్గిరిగుట్ట పోలీసులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పోనివ్వకుండా ఉదయాన్నే నిద్రలేపి అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదోళ్ల బ్రతుకులు మారుస్తామని చెప్పి 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ గ్యారంటీలను గాడి తప్పించి ఇప్పుడు పేదోళ్ల పొట్టకొట్టే విధంగా వ్యవహరిస్తున్నది అన్నారు. కాంగ్రెస్ ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి సర్కార్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. 6 గ్యారంటీలను పక్కనపెట్టి హైడ్రా ను తీసుకొచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి రాక్షసానందం పొందిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అన్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్న వివిధ డివిజన్ లలో సమస్యలు చెత్తకుప్పల పేరుకుపోయాయని గత కార్పొరేటర్లు తాజా మాజీలు



అయ్యారే తప్ప డివిజన్లను తాజాగా చేయలేదన్నారు. ప్రజలు ఇప్పటికైనా అర్థం చేసుకొని మోసపూరిత వాగ్దానాలిచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను మూడు కార్పొరేషన్లలో ఉన్న ప్రజలు తరిమికొట్టాలని అన్నారు

# రాజీయే రాజ మార్గము

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

## ఈ నెల 28 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం)**



ఈ నెల 28వ తేదీ జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 28, శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు . రాజీయే రాజ మార్గమని . చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌లకు భారతరత్న ప్రకటించాలి

## భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపకుడు మంతెన మణి కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం):**

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లకు భారతరత్న అవార్డులను ప్రకటించాలని




భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపకుడు మంతెన మణి కుమార్ అన్నారు. అజాది దివస్ సందర్భంగా సోమవారం జనగామలోని భగత్ సింగ్ చౌక్ వద్ద భగత్ సింగ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మణి కుమార్ మాట్లాడుతూ అమరులకి భారతరత్న ప్రకటించినప్పుడే నిజమైన నివాళి అని,భావి భవిష్యత్ తరాలకి వీరి ముగ్గురి అమరత్వం గురించి పాఠ్యాంశాల్లో చేర్చాలని, అది భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు పాల్గొన్నారు.

### మధ్యాహ్నం భోజనం

# తనిఖీ చేసిన ఎంఈఓ

**మల్దకల్, మార్చి 23 (ప్రభాత ఉదయం**



(కేటి దొడ్డి మండలం ఉమిత్యాల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఎన్. విజయభాస్కర్ సందర్శించారు. సోమవారం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం, కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. మూడవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్లు,ఆకు కూరలు, కూరగాయలుతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల హెచ్ఎం వి.జ్యోతిని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం రాయడం నేర్పాలని,పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ప్రతిరోజు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన పథకం పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర శాసన మండలి విప్‌గా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నియామకం

## కష్టపడే నాయకత్వానికి ఎల్లప్పుడు విజయం వరిస్తుంది

## తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**




విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా సేవలో ఎదిగి, విద్యార్థుల ఆశయాలను సాకారం చేసే నాయకుడిగా నిలిచి ఎమ్మెల్సీ గా, నేడు తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ విప్ గా నియమితులైనా బల్మూర్ వెంకట్ కి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ మీ నాయకత్వానికి, అంకితభావానికి ఈ పదవి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఈ బాధ్యతల్లో మరింత విజయాలు సాధిస్తూ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కష్టపడే నాయకత్వానికి ఎప్పుడూ విజయం తోడుంటుందని, వెంకట్ బాల్మూర్ విప్ పదవి అదే సాక్ష్యం అని అన్నారు. నిరంతర శ్రమ, అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధత, ఇవే వెంకట్ బాల్మూర్ ని ఈ స్థాయికి తీసుకువచ్చాయని, మీ కృషికి వచ్చిన ఈ గుర్తింపు, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలకు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.

# గగన్ పహాడ్‌లో షెడ్డు కోసం వేసిన రాడ్స్‌ను తొలగించాలి

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్ సర్కిల్ గగన్పహడ్ దళిత బస్తీలో అనుమతులు లేకుండ జనావాసాల మధ్య వేసిన షెడ్డు రాడ్స్ ను తొలగించాలని దళిత నాయకులు తలారి శ్రీరాములు కోరారు. ఈ విషయమై బస్తీ ప్రజలందరం కలసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేం దర్రెడ్డికి వినతి పత్రం సమర్పించామని గుర్తు చేశారు. ఆయన స్పందించి నోటీసులు అతికించారని, అలు తే 15 రోజులు పూర్తయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గాలి దుమారానికి రాడ్స్ ఊగుతుండటం త భయం వేస్తుందని, అధికారులు స్పందించి షెడ్డు కోసం ఇండ్ల మధ్య వేసిన రాడ్స్ ను తొలగించాలని కోరారు. లేని పక్షంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ను కలసి తమ బాధను చెప్పుకుంటామని గుర్తు చేశారు.




Therefore, you are hereby directed to show sufficient cause by a statement in writing within (15) days from the date of receipt of this notice as to why the above deviated portions shall not be demolished departmentally. Further you are hereby directed to stop the work forthwith and appear before the undersigned on dt:15.02.2026 at 12.30 PM in chambers of Deputy Commissioner for personal hearing to present your case and submit oral and written pleading together with the supporting documents. Failing which it will be constructed that you have no explanation to offer, and you are unwilling to attend personally and further action will be taken as per rules in force.

Deputy Commissioner,
Rajendra Nagar Circle -19,
Rajendra Nagar Zone, GHMC

To,
The Owner,
Gaganpahad, Rajendra Nagar,
Ranga Reddy District.

గగన్ పహాడ్ లో అనుమతిలేకుండా వేసిన షెడ్డు కు నోటీసులు అంటించిన రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు



## వేసవికాలంలో మంచినీటి కొరత రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

**వాటర్ వర్క్స్ డీజీఎమ్ త్రినాథ్‌ని కలసి వినతి పత్రం అందించిన మందలపు సాయిబాబా చౌదరి**

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి సర్కిల్ వాటర్ వర్క్స్ డీజీఎమ్ త్రినాథ్ ని కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసంత నగర్ పరిసర కాలనీలలోని అన్ని ఫేజ్ లకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని వినతి పత్రాన్ని అందించారు. డీజీఎమ్ త్రినాథ్ కి ఈ నియోజకవర్గంలో పూర్తి అవగాహన ఉందని పూర్వం ఆయన చేసిన పనితీరుని ఆయనకు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న అభివృద్ధి ఫలాలను అట్టడుగు నా ఉన్న ప్రతి పేదవారికి అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. కాబట్టి ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా సవ్యంగా జరగాలని డీజీఎమ్ త్రినాథ్ ని ఆయన కోరారు.

## కడవెండిలో జీవితంపై విరక్తి చెంది వృద్ధ మహిళ ఆత్మహత్య

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**



జిల్లాలోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన 80 సంవత్సరముల వయస్సు గల ఆవుల బాలమ్మ అనే వృద్ధ మహిళ జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఐదు సంవత్సరముల నుండి పక్షవాతంతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో సోమవారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిందని తెలిసింది. అప్పుడే ఇంటికి వచ్చిన ఆమె కుమారుడు ఆవుల రాములు అది గమనించి చికిత్స నిమిత్తం వెంటనే జనగామ జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ వృద్ధ మహిళ మృతి చెందిందని వారు తెలిపారు. మృతురాలు కుమారుడు ఆవుల రాములు ఇచ్చిన పిర్యాదు మేరకు దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

**గద్వాల ప్రతినిధి:**

కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కేటిదొడ్డి తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ కరుణాకర్ ప్రారంభించారు. తహసీల్దార్ కరుణాకర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతుల దాహార్తిని తీర్చడం కోసం శుద్ధమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా మండలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, అర్ఐ అశోక్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జీపీఓలు, మీసేవా నిర్వాహకులు,రేషన్ షాప్ డీలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రవీంద్రభారతి వద్ద బీజేపీ నాయకుల అరెస్ట్

## చలో అసెంబ్లీ నేపథ్యంలో బీజేపీ నాయకుల అరెస్ట్

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చలో ఆసెంబ్లీ కారక్రమానికి వెళుతున్న పలువరు బీజేపీ నాయకులను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్ట్ చేశారు. కొందరిని ముందస్థు అరెస్ట్ చేశారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్యదర్శి పొన్నమోని మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకులు ఎన్ మల్లారెడ్డి, షాబద విజయకుమార్, కె హరికిషన్, సూరెడ్డి వినయ్ రెడ్డి, గోద పాండు యాదవ్, పి సంతు గౌడ్, శ్రీనివాస్ తదితరులను రవీంద్రభారతి వద్ద పోలీసులు అరెస్ట్ చేసి అసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బీజేపీ నాయకులు వై.శ్రీదర్, తోకల శ్రీనివాస్ రెడ్డి లను వారి నివాసాల వద్ద అరెస్ట్ చేశారు.




హైదర్ గూడ లో చెత్త వేసే ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేసిన సిబ్బంది




సులేమాన్ నగర్ లో ఈ వేస్ట్ పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం: అత్తాపూర్ డీసీ వి సమ్మయ్య

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

పరిసరాల పరిశుభ్రత కు ప్రజలు సహకరించాలని అత్తా పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య సూచించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదరగూడ, అతా పూర్ పరిసరాలలో చెత్త వేస్తున్న ప్రాంతాలను శుభ్రం చేయించి అక్కడ ఇక మీదట చెత్త వేయరాదని అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోల కు చెత్త ఇవ్వాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించగలుగుతామని సూచించారు. సులేమాన్నగర్ లో శానిటరీ సూపర్వైజర్ ఎస్ వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఈ వేస్ట్ ను ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దని, జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కేంద్రాలలో అందజేసి పాయింట్లు పొందుకోవాలని సూచించారు. ర్యాలీ నిర్వహించి ప్రజలలో చైతన్యం కలుగచేశారు.





కుల్సుం పూర పోలీస్ స్టేషన్ లో రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు, నాయకురాలు

## ఆరు గ్యారెంటీల అమలను నిరసిస్తూ బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడి

**బిజెపి నాయకురాళ్లను అరెస్టు చేసిన పోలీసులు**

**అరెస్ట్ అయిన బీజేపీ నాయకురాళ్లను కుల్సుంపూర పోలీస్ స్టేషన్కు తరలింపు**

**రాజేంద్రనగర్, మార్చి23 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బిజెపి చలో అసెంబ్లీ కార్యక్రమం తలపెట్టింది. సోమవారం బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచందర్రావు పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజుభూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం అయ్యింది .జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, కార్యదర్శి మేకల వనితారెడ్డి,, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి అనురాధ, నాయకురాళ్ళు జ్యోతి,భువనేశ్వరి,రంగారెడ్డి జిల్లా కార్య బీజేపీ నాయకులు అసెంబ్లీలోకి చొచ్చు కొనడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి కుల్సుంపూర పోలీస్ స్టేషన్ కు తరలించారు . ఇచ్చిన ఆరోగ్యం అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ పి జె బాబును శాలువాతో సత్కరిస్తున్న వైద్యులు

## డాక్టర్ పి జె బాబును సన్మానించిన ఆర్.ఎం.పి, పి ఎం పి వైద్యులు

కొత్తకోట, మార్చి23 (ప్రభాత ఉదయం)వనపర్తి జిల్లా డాక్టర్ సెల్ మెడికల్ హ్యాశీడ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ పి జె బాబు ను కొత్తకోట, మదనాపురం మండలాల ఆర్.ఎం.పి, పి ఎంపీ వైద్యులు సన్మానించారు. ఇటీవల డాక్టర్ పి జె బాబును తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ పి జె బాబు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలాల అద్యక్షులు జాన్ ,జిల్లా వైస్ అధ్యక్షులు శ్రీశైలం , ప్రచార కార్యదర్శి యం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురికి నేల ఆరోగ్యంపై శిక్షణ కార్యక్రమాలు

**వ్యవసాయ వర్శిటీ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడి**

**బుద్వేల్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**



వ్యవసాయశాఖ సహకారంతో రాబోయే రెండు నెలల్లో ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి నేల ఆరోగ్యం పై శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రొఫెసర్ జయశం కర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి చివరి సమావేశం ప్రొఫెసర్ అల్ద్రాస్ జానయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ తో పాటు 99 రోజుల ప్రజా పాలన, పట్టణ ప్రణాళిక లో బాగంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి చెందిన ముగ్గురికి నేల ఆరోగ్యం, ప్రాముఖ్యత, నేల ఆరోగ్య పరీక్షలు, భూసార కార్డులు, నివేధిక రూపకల్పనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని 31 రైతు విజ్ఞాన కేంద్రాలు, 15 పరిశోధన సంస్థల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ పొందిన వారు ఆయా గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. దీని ద్వారా ఏ వంటలు వేస్తే అధిక ఆదాయం వస్తుం దో రైతులకు తెలిసే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 27 నుంచి మే 25 వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడానికి పాలకమండలి అమోదం తీసుకుంది. వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి 200 బృందాలు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 1600 గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ బృందాలు 2,40,000 మంది రైతులకు కీలక ఆరోగ్యకరమైన వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పిస్తారని ప్రొఫెసర్ జానయ్య తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ రెండు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలకు ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం):**



ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్య లకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని. వారి సమస్య లని త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించాలన్నారు. ఈనాటి ప్రజావాణి కార్యక్రమం లో మొత్తం 207 వినతులు వచ్చాయి.

**అందులో నుండి కొన్నింటి వివరాలు...**

కొడకండ్ల గ్రామం ఒ మండలానికి చెందిన బంగారు మల్లిఖార్జున్, తండ్రి సోమయ్య అతను... ఇంత వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయలేదని, ప్రస్తుతం వృధ్యాప్య ఫించన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సదరు వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూరు మండలం, లింగంపల్లి లో నివాసం ఉంటున్న రమేష్, తండ్రి వెంకటయ్య.. పేరున సర్వే నెంః 343లో 17 ఎకరాల 33 గుంటల భూమి కలదని, అందులో నుండి 15 ఎకరాల 39 గుంటల భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందని, మిగతా భూమిని మా తల్లిదండ్రుల వారసుడిగా అతని పేరు మీద మార్చి పట్టా ఇప్పించగలరని కోరుతూ విన్నవిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్న పేట గ్రామానికి చెందిన బేతి మాధవి ఆమె భర్త మురళి మృతి చెందారని, తాను నిరుపేదనని... తనకి వితంతు ఫించన్ మంజూరు చేయగలరని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, వివిధ శాఖల అధికారులు, వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం)**

ప్రజావాణికి ప్రతి వారం పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని పరిష్కరించకుండా అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసీ సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుంచి మొత్తం 56 ఆర్జీలు వచ్చాయన్నారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను సకాలంలో పరిష్కరించకుండా పెండింగ్ లో ఎందుకు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణికి సంబంధించి 435 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు.దరఖాస్తుదారు...



## భారీగా తగ్గిన బంగారం ధరలు

### యుద్ధ ప్రభావంతో దిగివస్తున్న రేట్లు

**హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

అమెరికా-ఇరాన్ మధ్య దాడులు ముదురుతుండటం, వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు పెరుగుతాయన్న ఆందోళనల వల్ల ప్రపంచ మార్కెట్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దింతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం తీవ్రతరం కావడం, ముడి చమురు ధరలు అధికంగా ఉండటంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం మొదలైన కొత్తలో అందరూ పోటీ పడి బంగారం కొనడంతో ధరలు ఆకాశానికి అంటాయి. ఇప్పుడు అంత రేటు పెట్టి ఎవరూ కొనలేక పోతుండటంతో ధరలు మెల్లగా దిగివస్తున్నాయి. ధరలు బాగా పెరిగినప్పుడు కొన్నవారు, ఇప్పుడు ఆ లాభాన్ని నగదుగా మార్చుకోవడానికి ఉన్న బంగారాన్ని అమ్మేస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో బంగారం నిల్వలు పెరిగి ధరలు తగ్గుతున్నాయి. బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉండటంతో, ప్రజలు బంగారం మీద కంటే డిపాజిట్లు లేదా బాండ్ల మీద పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం మొదలైంది. ఇది కూడా వడ్డీ రేట్లు పెరగడానికి దారితీస్తోంది. సోమవారం 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.595 తగ్గి రూ.14,002, 22క్యారెట్ల ధర రూ. 545 తగ్గి రూ. 12,835, 18 క్యారెట్ల ధర రూ.446 తగ్గి రూ.10,502. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,950 తగ్గి రూ.1,40,020, 22 క్యారెట్ల బంగారం ధర రూ.5,450 తగ్గి రూ.1,28,350, 18 క్యారెట్ల బంగారం ధర రూ.4,460 తగ్గి రూ.1,05,020 వద్ద చేరింది. హైదరాబాద్,వరంగల్,నిజామాబాద్, ఖమ్మంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502కు చేరింది. విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి ధర రూ.15 తగ్గి రూ.230, కేజీకి రూ.2,30,000 వద్ద రూ.15,000 తగ్గింది.



కలెక్టర్‌కు పూల బొకే ఇస్తున్న డీసీసీ అధ్యక్షురాలు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిసిన డీసీసీ అధ్యక్షురాలు

### జిల్లా పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగాలి

### డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై సానుకూలంగా పనిచేయాలని పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన కలెక్టర్ కి ఆమె శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మినారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచ రాములు పాల్గొన్నారు.

## తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి, నిర్మాణ రంగానికి కొత్త ఊపిరి

### ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన గాదె శివ

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

1. 375 గజాల వరకు జీ ౦6 అంతస్తులకుభవనాలకు అనుమతి ఇవ్వడం,
2. 500 గజాల నివాస స్థలంలో రోడ్డు వెడల్పును అనుసరించి 40 ట్ రోడ్డుకి జీ ౦8, 60 ట్ రోడ్డుకి జీ ౦9,

80 ట్ రోడ్డుకి జీ ౦10 వరకు అంతస్తులకు అనుమతులు కల్పించడం నిర్మాణ రంగానికి గొప్ప ప్రోత్సాహం.టీడీఆర్ వినియోగాన్ని సులభతరం చేసి, భూ యజమానులు, బిల్డర్లకు మరింత అవకాశాలు కల్పించింది. ఇది కేవలం బిల్డర్లకే కాదు---సాధారణ ప్రజలకు కూడా ఒక గొప్ప అవకాశం. గృహ కొనుగోలు దారులకు తక్కువ ధరల్లో ఇళ్లు అందే అవకాశం పెరుగుతుంది. స్క్వేర్ ఫీట్ ధరలు నియంత్రణలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఒక ఆశాకిరణం. భూమి యజమానులకు కూడా ఈ నిర్ణయాలు పెద్ద ఊరటనిస్తున్నాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో పెరుగుతున్న భూమి విలువలను దృష్టిలో ఉంచుకుని, తమ స్థలంలో అదనపు అంతస్తులు నిర్మించుకునే అవకాశం రావడం వారికి ఆర్థికంగా లాభదాయకం అవుతుంది. సెట్‌బ్యాక్‌లలో సడలింపులు ఇవ్వడం, టిడిఆర్ వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకువస్తాయి. రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇది బలంగా తోడ్పడుతుంది. ప్రభుత్వం అవసరమైనప్పుడు భూ యజమానులకు టిడిఆర్‌లను ఇవ్వడం, వాటిని బిల్డర్లు సులభంగా కొనుగోలు చేయడం ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయి. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడం వల్ల రిజిస్ట్రేషన్లు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. అదే సమయంలో ప్రజలకు తక్కువ ధరల్లో గృహాలు అందుబాటులోకి రావడం ఒక గొప్ప సామాజిక ప్రయోజనం. భవనాల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గతంలో ఉన్న క్లిష్ట విధానాలను సరళీకృతం చేసి, అనుమతుల కోసం పడే సమయాన్ని తగ్గించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం తీసుకొస్తున్నాయి. అలాగే, ఇప్పటికే ఉన్న భవనాలను ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసుకునే విధంగా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవడం ఎంతో ప్రాముఖ్యంగా మారింది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం, ప్రజల కోసం, అభివృద్ధి కోసం మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు మా పూర్తి మద్దతు ఇస్తామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ తెలిపారు.



## ప్రజావాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీని కలిసిన రాజన్న టీమ్

### ప్రజల సమస్యలపై ఫిర్యాదు


**కూకట్‌పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం)**

మూసాపేట్ మున్సిపల్ కార్యాలయం లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరారు. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం, వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ ని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ హైస్కూల్‌ను మంజూరు చేయాలి

### నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం):**



జిల్లా కలెక్టరేట్ ప్రజవాణి లో నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ హై స్కూల్ ను మంజూరు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కుసోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా బిర్రు ఇస్తారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ హై స్కూల్ ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం తెలిపారని, దాంట్లో భాగంగా జనగామ నియోజకవర్గానికి హైస్కూల్ ఏర్పాటు చేస్తే నియోజకవర్గం లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ,బీసీ విద్యార్థులు ఎంతో ఉపయోగం పడుతుందని కలెక్టర్ ను తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్బం పరమేష్, బిర్రు మధుబాబు తదితరులు పాల్గొన్నారు




సత్కారం పొందుతున్న కవి బుజేందర్

## కవి సమ్మేళనంలో కవి సత్కారం పొందిన సామాజిక కవి మాన్యపు భుజేందర్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23(ప్రభాత ఉదయం):**

తెలంగాణ ప్రభుత్వం- భాషా సాంస్కృతిక శాఖ, వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ బహు భాష కవి సమ్మేళనంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ పాల్గొని "నిజాన్ని నిర్భయంగా చెప్పేదే కవిత" అనే శీర్షికతో కవితా గానం చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హనుమకొండ ఏసీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా సన్మానం సత్కారం అందుకున్నారు.. ఈ కార్యక్రమంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ సిరాజోద్దీన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆచార్య వెలిదండి రవికుమార్, బీటవరం శ్రీమన్నారాయణ, అన్వర్, పోతన చారి, వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608